


[మీనా ఎందుకిలా చేసింది? ఈ ప్రశ్నకు సమాధానం కావాలంటే మరో ప్రశ్న—'ఈ సమాజంలో స్త్రీకి రక్షణ ఉందా?' అని వేసుకోవాల్సి ఉంటుంది. సాంప్రదాయపు అట్టడుగు పొరల్లోకి వెళ్ళి వెదికితేగాని పై ప్రశ్నకు సమాధానం దొరకదు.

ఎందరో అభాగినులు. అందులో మీనా ఒకర్తి. ఆమె కథ చదవండి. చదివి ఆలోచించండి.]

కొత్త శీర్షిక:

# మీనా కథ

ఉత్తర ప్రదేశ్‌లోని ఇటావా నగరంలో ఉన్న కొద్ది మంది ధనికుల్లో ఛోటేలాల్ జైన్ ఒకడు. అతనికి ఏడుగురు కొడుకులు. ఇద్దరు కూతుళ్ళు. కూతుళ్ళకు పెళ్ళిళ్ళు అయ్యాయి. అత్తవారిండ్లలో ఉన్నారు. సతీష్, నరేశ్, సురేశ్, ప్రభాత్, రాకేశ్, రాజేశ్, రాజీవ్ ఛోటేలాల్ కొడుకుల పేర్లు. ఈ ఏడుగురిలో సురేశ్, ప్రభాత్ మూగవాళ్ళు. అయినా సురేశ్ ఎం. ఏ. పాసయ్యాడు. ప్రభాత్‌కు మూగతనంతోపాటు కళ్ళ జబ్బు కూడా ఉన్నందువల్ల ఇంటిదగ్గరే చదువు సంధ్యలు లేకుండా ఉండిపోయాడు.

పెద్ద అన్నగారైన సతీష్ చంద్రజైన్ వ్యాపారం సురేశ్ చంద్ర చూస్తుండేవారు. మూగవాడైనా తెలివైనవాడూ, చదువుకొన్నవాడూ అవడంవల్ల వ్యాపార సంబంధమైన విషయాలను సమర్థవంతంగానే చూసుకోగలుగుతున్నారు. 70 ఏళ్ళ వృద్ధుడైన తండ్రి అందరికీ తలొక వ్యాపారం అప్పగించాడు.

అందరికంటే సతీష్ చంద్ర బట్టలవ్యాపారంలో బాగా సంపాదించసాగాడు. అతనికి ఇద్దరు కొడుకులు. ముగ్గురు కూతుళ్ళు. మూగవాడైన సురేశ్‌కు బీదపిల్ల మీనాను ఇచ్చి వైభవంగా పెళ్ళి చేశారు.

మీనా తండ్రి పేరు, ఫూల్‌చంద్. అతనికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కూతురికి తన తాహతుకు మించిన కట్నం ఇచ్చి పెళ్ళిచేసి అప్పుల పాలయ్యాడు. అయినా అతని పెద్దకూతురు అత్తవారింట్లో సుఖపడలేదు. ఒకరోజు ఫూల్‌చంద్‌కు తన కూతురు కాలి చనిపోయినట్టు వార్త అందింది. స్టౌవ్ వెలిగిస్తూ ప్రమాదవశాత్తు కాలిపోయినట్టు అత్తవారి కుటుంబం రిపోర్టు. కాని ఇరుగుపొరుగు వాళ్ళ ద్వారా తన కూతురు చావ లేదనీ, చంపబడిందనీ తెలుసుకున్న ఆ తండ్రి శరీరంలో రక్తం కుతకుతలాడింది. అల్లుడి హత్య చేసిగాని ఆ తండ్రి మనసు ఊరటచెందలేదు.

ఫూల్‌చంద్‌కు జన్మఖైదు విధించబడింది. మీనా వివాహం మూగవాడైనా పెద్దింటి కుర్రవాడితో, కట్నం లేకుండా జరుగుతున్నందుకు అతను సంతోషించాడు. పెరోల్ మీద వచ్చి, ఫూల్‌చంద్ కన్యాదానం కూడా చేశాడు. సంపన్న కుటుంబంలో తన రెండో బిడ్డ సుఖంగా బతకాలని మనసారా కోరుకున్నాడు. తను నమ్మిన దేవుళ్ళకు మొక్కుకొన్నాడు.

మీనాకు అత్తవారింట్లో పెద్దగా కష్టాలు లేవు. భర్త మూగవాడైనా అమృత హృదయుడు. చదువుకొన్నవాడు. కాని మీనాకు మాత్రం తన భర్త మూగవాడనే హీనభావం నిరంతరం బాధించేది. పుట్టింటికి వెళ్ళడం కూడా మానేసింది. పెళ్ళయిన కొత్తలో "బంగారు బొమ్మలా ఉంది. పాపం! బీదతనం వల్ల మూగవాడికిచ్చి చేశారు." ఇరుగు పొరుగు వాళ్ళు అంటూ ఉండేవారు. మీనా ఎదురుగానే అనేవారు. మీనాకు ఆ మాటలు వింటుంటే చచ్చిపోవాలనిపించేది. ఒకసారి ఇంటి వెనక ఉన్న బావిలో దూకింది. సమయానికి వెతికి తియ్యడంవల్ల ఆమె ప్రాణంతో బయటపడింది.

క్రమంగా మీనా జీవితంతో రాజీ పడటం నేర్చుకున్నది. వివాహం అయి పన్నెండేళ్ళు పూర్తి అయింది. ముగ్గురు ఆడపిల్లలకు తల్లి అయింది. ఇంటి చాకిరి ఎక్కువగా మీనా చేస్తుంది. ఆమె భర్తకు అన్న లాభాలలో భాగం ఇచ్చేవాడుకాదని అందరూ అంటారు. భర్త మూగతనాన్ని ఆసరా చేసుకొని తమకు రావాల్సిన వ్యాపారంలోని లాభాలను బావగారు ఇవ్వడం లేదని మీనాకు తెలుసు. కొంతకాలం మౌనం వహించింది. ముగ్గురు ఆడపిల్లలు, పెద్దవాళ్ళవుతున్నారు. వాళ్ళ పెళ్ళిళ్ళ గురించిన దిగులు మీనాకు ఇప్పటినుంచే పట్టుకుంది. ఆమె బావగారిని నిలదీసి తమ వాటా గురించి అడగడం ప్రారంభించింది. 18 గదులున్న అంతపెద్ద భవంతిలో సురేశ్, మీనా, ఉండటానికి పై అంతస్థులో ఒక గది మాత్రం కేటాయించడం జరిగింది. పన్నెండేళ్ళూ ఆ గదిలోనే వాళ్ళ కాపురం.

*

అది 1982 నవంబరు 5వ తేదీ. ఇన్‌స్పెక్టర్ శర్మ ఉదయం టీ తాగుతున్నాడు. జవాను వచ్చి సతీష్ చంద్రజైన్ వచ్చాడనీ, ఆఫీసు రూంలో కూర్చుని ఉన్నాడనీ చెప్పాడు. ఆ పట్టణంలో సతీష్ చంద్రజైన్‌ను తెలియని వాళ్ళు చాలా తక్కువ. ఇన్‌స్పెక్టర్ శర్మ లేచి ఆఫీసు గదిలోకి వచ్చాడు.

"చెప్పండి జైన్‌సాబ్! ఏమిటి విశేషం ఇంత పొద్దుటే వచ్చారు?" శర్మ ప్రశ్నించాడు.

"ఏం చెప్పమంటారు? జరగరానిదే జరిగింది." అంటూ ప్రారంభించాడు సతీష్‌జైన్.

"రాసివ్వండి." అన్నాడు శర్మ.

"రాసి పట్టుకొచ్చాను." వ్రాసి, తెచ్చిన రిపోర్టును ఇన్‌స్పెక్టర్‌కు అందించాడు జైన్.

ఇన్‌స్పెక్టర్ శర్మ తన సిబ్బందితో బైలుదేరి లాల్‌పురాలో ఉన్న జైన్ ఇంటికి వెళ్ళాడు. అది రెండంతస్థుల విశాలమైన బంగళా. ఛోటేలాల్ పెద్దకొడుకుతో ఇదే ఇంట్లో నివసిస్తున్నాడు.

"ఏ గది?" శర్మ అడిగాడు సతీష్‌ను.

"డ్రాయింగ్ రూం."

డ్రాయింగ్ రూం తలుపులు లోపలనుంచి వేసి ఉన్నాయి. ఇన్‌స్పెక్టర్ తలుపులు తట్టాడు.

తెరుచుకోలేదు. పోలీసు జవాన్లు తలుపుల్ని బలవంతంగా కొట్టగా గడియ ఊడింది. తలుపులు తెరుచుకొన్నాయి. ఎదురుగా సీలింగ్ ఫాన్‌కు వేలాడుతున్న స్త్రీ శవం కన్పించింది. ఆమె రెండు వేళ్ళూ మగవాడి షర్టుతో కట్టివేయబడి ఉన్నాయి. దూరం ఒక స్టూల్ పడి ఉంది. కొద్దిదూరంలో ఉన్న సోఫాలో ముగ్గురు ఆడపిల్లల మృత దేహాలు పడిఉన్నాయి. ఆ పక్కనే ఒక కర్ర ఉంది. ఆ కర్రతోనే ఆ ముగ్గురు కంఠాలను నొక్కి చంపినట్టు తెలుస్తున్నది.

ఆ పసివాళ్ళ మృత దేహాలను చూస్తూ ఉండిపోయాడు శర్మ. "ఇది ఎలా జరిగింది?" కక్ష్మి సతీష్‌జైన్ ముఖంలోకి లోతుగా చూస్తూ అడిగాడు. ఎన్నో శవాలను చూసిన శర్మ మనసు కూడా ఆ పసిపాపల శవాలను చూస్తుంటే ద్రవించిపోయింది.

మారాలని అరుస్తున్నారు. ఎక్కడ మారిందీ సమాజం?

కట్నం అనే పిశాచి కఠోరహస్తాలలో నాలాంటి అబలల జీవితాలు రోజూకెన్ని నలిగిపోతున్నాయి? చట్టం చేశారు. ప్రయోజనం? కట్నం పేరుతో కోడళ్ళను చంపే అత్తమామల్ని శిక్షించండి. కొడుకుల్ని అమ్ముకొనే తల్లిదండ్రులను దండించండి. ఈ సమస్యల్ని సాహిత్యంలోనూ సినీమాలలోనూ చూపిస్తున్నారు. కాని అసలు మూలకారణం చూపించలేకపోతున్నారు. సరైన అవగాహనను కలుగజెయ్యడం లేదు. విద్యా విధానంలో మార్పు రావాలి. నేనూ నా బిడ్డలూ ఈ కుళ్ళి కంపు కొడుతున్న సమాజం నుండి దూరంగా చాలా చాలా దూరంగా వెళ్తున్నాను — మీనా కుమారిజైన్."

"ఈ రైటింగ్ ఎవర్ది?" శర్మ సతీష్ జైన్‌ను అడిగాడు.

స్థానిక వార్తా పత్రికలు, ఇది ఆత్మహత్య కాదనీ, హత్య అనీ, పోలీసు డిపార్టుమెంటు ఈ విషయంలో నిర్లక్ష్య వైఖరిని చూపిస్తుందనీ వ్రాశాయి. కొన్ని సాంఘిక సంస్థలు మీటింగులు పెట్టి కేసును పరిశీలించి దుర్మార్గుల్ని దండించాలని డిమాండ్ చేశాయి.

మీనా ముగ్గురు పిల్లల తల్లి అయి ఇలాంటి పని ఎందుకు చేసింది. అదీకాక మీనా తాతగారు ఛోటేలాల్ ఆ ముగ్గురు ఆడపిల్లల పేర్లమీద బ్యాంకుల్లో పెద్ద మొత్తాలు వేశాడు. ఆ పరిస్థితుల్లో ఆమె పిల్లల్ని చంపాల్సిన అవసరం ఏమిటి?

సతీష్‌జైన్ ఇచ్చిన రిపోర్టు కూడా సందేహానికి ఆస్కారం కలుగజేస్తున్నది.

"నా సోదరుడు సురేశ్ మూగవాడు. అతనికి ముగ్గురు ఆడపిల్లలు. అతని భార్య మీనా రాత్రి డ్రాయింగ్‌రూంలో తన పిల్లలతో పడుకొన్నది.


మీనాకుమారి జైన్ — డాలీ — అంజు — నీతు

"అదేనాకూ అర్థం కావడంలేదు ఇన్‌స్పెక్టర్! మీనా తన పిల్లల్ని చంపి ఆత్మహత్య చేసుకున్నట్టు స్పష్టంగానే తెలుస్తుందిగా?"

ఇన్‌స్పెక్టర్ డ్రాయింగ్ రూం పరిశీలించసాగాడు. మంచం మీద ఒక నవల ఉన్నది. ఆ నవలలో ఒక మడత పెట్టిన కాగితం ఉంది. కాగితం విప్పి చూశాడు.

అందులో —

"నాకు ముగ్గురు ఆడపిల్లలు. ఎంత కట్నం ఇస్తే వీళ్ళ పెళ్ళిళ్ళు అవుతాయి? మూగవాళ్ళనూ, కుంటివాళ్ళనూ చుట్టూ వాళ్ళు కాకుల్లా ఎందుకు పొడుస్తారు? వాళ్ళను చూస్తే అందరికీ చిన్న చూపే. ఎగతాళే. స్వంత అన్నదమ్ములు కూడా సోదరుడి అసహాయతను తమ స్వార్థానికి వినియోగించుకోవడానికి వెనకాడరు. చాలామంది సమాజం

"ఆమెదే!"

మీనా శవాన్ని దించారు. ఉరివేసుకున్న ఆమె నాలుక బయటికిరాలేదు. కళ్ళు తెరవడి లేవు. తల్లి శవంతోపాటు అంజు (9 సంవత్సరాలు) సవిత (6 సంవత్సరాలు) నీతూల (2 సంవత్సరాలు) శవాలను కూడా పోస్టు మార్టమ్‌కు పంపించారు. ఇంత జరుగుతున్నా సురేశ్‌జైన్ ఒక మూల విచారంగా నిల్చుని ఉన్నాడు. అతను మూగవాడు, చెవిటివాడు అందువల్లనే కావచ్చు పోలీసులు అతని నుంచి ఎలాంటి సమాచారం రాబట్టడానికి ప్రయత్నం చెయ్యలేదు.

ఈ కేసు విషయంలో పోలీసు డిపార్ట్‌మెంటు ఉదాసీనత వహించిందని అక్కడి వారి అభిప్రాయం. దానికి కారణం జైన్ కుటుంబానికి ఇటావాలో గల పరపతి అని కూడా చాలామంది అభిప్రాయం.

తెల్లవారి తలుపులు కొట్టినా సమాధానంలేదు. ఆమె తన పిల్లల్ని చంపి, తను ఆత్మహత్య చేసుకున్నట్టు అనుమానంగా ఉంది." అని రిపోర్టు.

అతనికి ముందుగానే ఆమె తన పిల్లల్ని చంపి, ఆత్మహత్య చేసుకొన్నట్టుగా ఎలా తెలిసింది. ఆ రోజు ఛోటేలాల్ ఊళ్ళో లేదు. ఆమె గదిలో దొరికిన ఉత్తరంతాలుకు చేతివ్రాత, చేతివ్రాత నిపుణులచేత పరీక్షించబడలేదు. ఆ గదిలో పెన్ లేదు. మీనా కంఠానికి ఉన్న తాడు కొత్తది. ఇంత కొత్తతాడు ఆమెకు ఎక్కడ్నుంచి వచ్చింది? కాళ్ళకు మగవాళ్ళ షర్టు ఎందుకు కట్టి ఉంది?

ఇన్ని ప్రశ్నలూ ప్రశ్నలుగానే మిగిలిపోయాయి.

మీనా పిల్లల్ని చంపి తను ఆత్మహత్య చేసుకున్నట్టుగా కేసు క్లోస్ చెయ్యడం జరిగింది: □

9. శస్త్ర చికిత్స ద్వారా గుండె మార్పిడి చేసిన మొదటి వైద్యుడు....

క్రిస్టియన్ బెర్నార్డ్ (ద. ఆఫ్రికా) 1967లో.